## ఎమ్మెల్యే పల్లాను కలిసిన బీఆర్ఎస్ నాయకులు



బీఆర్ఎస్ నాయకులతో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

చేర్యాల, జూన్ 10 : ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని మంగళవారం జనగామలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ చేర్యాల మండల అధ్యక్షుడు అనంతుల మల్లేశం, చేర్యాల ప్రాంత బీఆర్ఎస్ యువ జన విభాగం ఇన్‌చార్జి శివగారి అంజయ్య, కొమురవెల్లి మండలంలోని రసులాబాద్ మాజీ సర్పంచ్ పచ్చిమడ్ల స్వామిగౌడ్, లెనిన్‌నగర్ బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు మచ్చేందర్ తమ పుట్టిన రోజు సందర్భంగా ఎమ్మెల్యే పల్లాను కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా బీఆర్ఎస్ నాయకుల పుట్టిన రోజు సందర్భంగా వారికి శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలియజేయడంతోపాటు వారితో కేక్ కట్ చేయించి స్వీట్లు తినిపించారు. చేర్యాల, కొమురవెల్లి మండలాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు సుంకరి మల్లేశంగౌడ్, ముస్త్యాల బాల్‌నర్సయ్య, పెడుతల ఎల్లారెడ్డి, తాండ్ర నవీన్‌రెడ్డి, వడ్లకొండ శ్రీనివాస్, కొంగరి గిరిధర్, ఏర్పుల మహేశ్, శనిగరం లక్ష్మణ్, జంగిటి యాదగిరి, గర్నెపల్లి రాము, మీస సత్యనారాయణ పాల్గొన్నారు.

## బీఆర్‌కే భవన్‌కు భారీ సంఖ్యలో తరలిరావాలి



దుబ్బాక ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

దుబ్బాక,జూన్10: తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమ నేత,రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ బుధవారం కాళేశ్వరం కమిషన్ ఎదుట హాజరవుతున్నందున ఆయనకు మద్దతుగా బీఆర్‌కే భవన్‌కు బీఆర్ఎస్ శ్రేణులు తరలి రావాలని ఆపార్టీ జిల్లా అధ్యక్షుడు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా తెలంగాణను సస్యశ్యామలంగా మార్చిన అపార భగీరథుడు కేసీఆర్ అని కొనియాడారు. కేసీఆర్‌పై కక్షసాధింపు చర్యలో భాగంగా కాంగ్రెస్ సర్కారుకాళేశ్వరంపై దుష్ప్రచారం చేసిందన్నారు. ఎన్ని కుట్రలు చేసినా చివరకు సత్యమే గెలుస్తుందని, విచారణలో కేసీఆర్ కడిగిన ముత్యంగా తిరిగివస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## గ్రంథాలయ భవనాన్ని పరిశీలించిన చైర్మన్

హుస్నాబాద్‌టౌన్, జూన్ 10: హుస్నాబాద్ పట్టణంలోని గ్రంథాలయభవనాన్ని మంగళవారం చైర్మన్ కేడం లింగమూర్తి పరిశీలించారు. నూతనంగా నిర్మిస్తున్న భవనం పూర్తికావడానికి రూ.30లక్షలను ప్రభుత్వం మంజూరుచేయడంతో ఆనిధులతో చేపట్టే పనులను ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. భవనంలో ఫర్నిచర్, మూత్రశాలలు, తలుపులతోపాటు పలు పనులను అధికారులు గుర్తించారు. త్వరలోనే పనులు ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని చైర్మన్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డీఈఈ నాగరాజు, ఏఈ సాయికిరణ్ పాల్గొన్నారు.

## అంకంపేట మహంకాళి ఆలయానికి గ్రానైట్ అందజేత



ఎమ్మెల్యే హరీశ్‌రావు తరఫున మహంకాళి దేవాలయానికి గ్రానైట్ అందించిన అంకంపేట గ్రామ నాయకులు

సిద్దిపేట,జూన్ 10: సిద్దిపేటరూరల్ మండలం చింతమడక మధిర గ్రామం అంకంపేట రెడ్డిసంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న మహంకాళి అమ్మవారి దేవాలయానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు రూ.2లక్షల విలువ గల గ్రానైట్‌ను విరాళంగా అందజేశారు. మంగళవారం చింతమడక మాజీ సర్పంచ్ హంస కేతన్ రెడ్డి , పార్టీ నాయకులు దేవాలయ నిర్వాహకులకు గ్రానైట్ అందజేశారు. ఈ సందర్భంగా రెడ్డి సంఘం సభ్యులు కిష్టారెడ్డి, బాల్‌రెడ్డి,చెన్నారెడ్డి,ముత్యంరెడ్డి,రాజిరెడ్డి,మల్లారెడ్డి, నరేశ్ రెడ్డి, రాములు,రాజు కనకయ్య, కొండల్‌రెడ్డి మాట్లాడారు. రూ .2లక్షల విలువ గల గ్రానైట్ అందించిన ఎమ్మెల్యే హరీశ్‌రావుకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## అమ్మవారి దర్శనానికి బారులు



రేణుకాఎల్లమ్మ దర్శనం కోసం క్యూలో వేచి ఉన్న భక్తులు

హుస్నాబాద్‌టౌన్, జూన్ 10: హుస్నాబాద్ రేణుకాఎల్లమ్మ దర్శనం కోసం మంగళవారం భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఉదయంనుంచే భక్తులు వివిధ ప్రాంతాల నుంచి ఆలయానికి తరలిరావడం కనిపించింది. అమ్మవారి ఆలయ ఆవరణలో భక్తులు పట్నాలు వేసేందుకు రావడంతో ఒక్కో కుటుంబానికి గంటకుపైగా సమయం పట్టింది. సాధారణ దర్శనంతోపాటు ప్రత్యేక దర్శనం క్యూ భారీగానే ఉంది. దీంతో దర్శనం కోసం భక్తులు గంటల తరబడి వేచిఉన్నారు. అమ్మవారికి బోనంసమర్పించి, ఒడిబియ్యం, చీరసారెలతో భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి దంపతులు అమ్మవారిని దర్శించుకోగా ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవకమిటీ సభ్యులు పచ్చిమట్ల రాధ, ముప్పిడి రాజిరెడ్డి, పూదరి శ్రీనివాస్, శరబంధం, రాజయ్య పాల్గొన్నారు.

## మున్సిపల్ సిబ్బందికి ఉచితంగా కంటి పరీక్షలు

సిద్దిపేట, జూన్ 10: సిద్దిపేట మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బందికి మమతా కంటి దవాఖాన ఆధ్వర్యంలో ఉచితంగా కంటి వైద్య శిబిరం నిర్వహించినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ కడవేర్గు మంజులా రాజనర్సు తెలిపారు. మంగళవారం సిద్దిపేట పట్టణంలోని విపంచి కళానిలయంలో మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్‌తో కలిసి వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యోగులు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్య పరీక్షలు చేయడంతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు.

## ఉచిత మెగా వైద్య శిబిరానికి స్పందన



రోగులకు మందులు పంపిణీ చేస్తున్న వైద్యసిబ్బంది

హుస్నాబాద్‌రూరల్, జూన్ 10: మండలంలోని పందిల్ల గ్రామంలో మంగళవారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి స్పందన లభించింది. మాజీ సర్పంచ్ రమేశ్ ఆధ్వర్యంలో సురభీ మల్టీ స్పెషాలిటీ దవాఖాన, సురభీ మెడికల్ కళాశాల సహకారంతో గ్రామంలో వైద్యశిబిరం నిర్వహించారు. వైద్యశిబిరానికి 600 మంది రోగులు హాజరుకాగా 360 మందికి రక్తపరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శస్త్ర చికిత్సలు అవసరం ఉన్న రోగులకు దవాఖానలో ఉచితంగా ఆపరేషన్లు చేస్తామని వైద్యులు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తోడేటి రమేశ్, దవాఖాన పీఆర్‌వో పరశురాములు, వైద్యులు, దవాఖాన సిబ్బంది పాల్గొన్నారు.

## శాంతియుతంగా ఎన్నికలు జరిగేందుకు సహకరించాలి



రేబర్తి గ్రామస్తులతో మాట్లాడుతున్న హుస్నాబాద్ ఏసీపీ సదానందం

మద్దూరు(ధూళిమిట్ట), జూన్10: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు శాంతియుత వాతావరణంలో జరిగేందుకు ప్రజలు సహకరించాలని హుస్నాబాద్ ఏసీపీ సదానందం కోరారు. మంగళవారం మద్దూరు, ధూళిమిట్ట మండలాల్లోని కొండాపూర్, శిబ్బి తండా, బెక్కల్, బైరాన్‌పల్లి, వల్లంపట్ల, రేబర్తి, లద్నూర్, మర్మాముల, సలాఖపూర్ గ్రామాలను ఆయన సందర్శించారు. ఆయా గ్రామస్తులతో ఏసీపీ ప్రత్యేకంగా మాట్లాడారు. ధూళిమిట్ట మండలంలోని భూభారతి రెవెన్యూ సదస్సును ఏసీపీ పర్యవేక్షించారు. అనంతరం మద్దూరు పీఎస్‌ను ఏసీపీ సందర్శించి స్థానిక పోలీసులకు ప్రత్యేకంగా పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో చేర్యాల సీఐ ఎల్. శ్రీను, ఎస్సై షేక్ మహబూబ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి



గజ్వేల్: ఆర్అండ్ఆర్ కాలనీలో బడిబాటలో భాగంగా ప్రచారం చేస్తున్న ఉపాధ్యాయులు

### దుబ్బాక ఎంఈవో ప్రభుదాస్



దుబ్బాక : మల్లాయిపల్లిలో ప్రభుత్వ స్కూల్‌కు విద్యార్థులను పంపించాలని కోరుతున్న ఎంఈవో ప్రభుదాస్




నంగునూరు: ప్రభుత్వ స్కూల్‌లో తమ పిల్లలను చేర్పిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు

దుబ్బాక,జూన్10: ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఎంఈవో ప్రభుదాస్ విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. మంగళవారం దుబ్బాక మున్సిపల్ పరిధిలోని మల్లాయిపల్లిలో నిర్వహించిన బడిబాటలో ఆయన పాల్గొన్నారు. పాఠశాల, అంగన్‌వాడీ ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పాఠశాల, విద్యార్థులకు కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజులు చెల్లించి ఇబ్బందులకు గురికావద్దన్నారు. ప్రభుత్వ స్కూల్‌లో ఉచిత విద్యతో పాటు దుస్తులు, రుచికరమైన భోజనం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్త, వార్డు పెద్దలు పాల్గొన్నారు.

**ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య**

గజ్వేల్, జూన్ 10: ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నామని ఆర్అండ్ఆర్ కాలనీలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. మంగళవారం ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరుతూ విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా పాఠ్య, నోట్ పుస్తకాలు, దుస్తులు, మధ్యాహ్న భోజనం, ఆధునిక హంగులతో తరగతి గదులు, విశాలమైన ఆవరణం ఉందని తెలిపారు.

**ప్రభుత్వ బడులకు ఆకర్షితులవుతున్నారు**

నంగునూరు, జూన్ 10 : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు సాధిస్తున్న నాణ్యమైన ప్రగతిని గమనిస్తున్న ప్రైవేట్ పాఠశాల తల్లిదండ్రులు క్రమంగా ప్రభుత్వ బడులకు ఆకర్షితులవుతున్నారని మండల విద్యాధికారి దేశిరెడ్డి అన్నారు. మన్నె హేమచందర్ అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడు వారి పిల్లలను సిద్దిపేట పట్టణంలోని ఢిల్లీ పబ్లిక్ సెకండరీ స్కూల్ నుంచి తీసి మండలంలోని నర్మెట జిల్లా పరిషత్ హైస్కూల్‌లో చేర్పించినట్లు తెలిపారు. అధిక ఫీజులు భరించనప్పటికీ నాణ్యమైన విద్య అందడం లేదని, అధిక ఒత్తిడి పిల్లలను మానసికంగా కుంగదీస్తున్నారని గుర్తించి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించినట్లు తెలిపారు. మిగతా తల్లిదండ్రులు కూడా ఈ విషయాన్ని ఆదర్శంగా తీసుకొని నాణ్యమైన ఉచిత విద్య పొందాలని కోరారు.

**కొమురవెల్లిలో....**

కొమురవెల్లి, జూన్ 10 : విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేట్ మోజు నుంచి బయటకు రావాలని మండల విద్యాధికారి బి.రమేశ్ కోరారు. మండల కేంద్రంలోని రైతువేదికలో ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందన్నారు. ఉచితంగా యూనిఫామ్, మధ్యాహ్నభోజనం, పాఠ్యపుస్తకాలతో పాటు సకల వసతులు ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నాయని, తమ పిల్లలను సర్కారు బడుల్లోనే చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అమ్మ కమిటీ చైర్మన్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అపరిచితుల మాటలు నమ్మవద్దు

### గజ్వేల్ ఏఎస్సై ఉమారెడ్డి



గజ్వేల్: ఎర్రవల్లిలో మాట్లాడుతున్న ఏఎస్సై ఉమారెడ్డి



హుస్నాబాద్‌రూరల్: మీర్జాపూర్‌లో ఉపాధి కూలీలకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్న పోలీసులు

గజ్వేల్, జూన్ 10: మహిళల రక్షణకు ఉన్న చట్టాలు, సైబర్ నేరాలపై ఆర్అండ్ఆర్ కాలనీలోని ఎర్రవల్లిలో మంగళవారం షీటీం బృందం సభ్యులు అవగాహన కల్పించారు. మహిళలకు ఏ రకమైన ఇబ్బందులు జరిగినా మౌనం వీడి పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఏఎస్సై ఉమారెడ్డి సూచించారు. మహిళా రక్షణకు చట్టాలు పెద్దపీట వేస్తున్నాయని, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. అపరిచితుల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

**మీర్జాపూర్‌లో**

హుస్నాబాద్‌రూరల్, జూన్ 10: సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలు, మహిళల రక్షణ కోసం ఉన్న చట్టాలపై మంగళవారం మండలంలోని మీర్జాపూర్‌లో ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశానికి వెళ్లి కూలీలకు హుస్నాబాద్ పోలీసులు అవగాహన కల్పించారు. స్కూల్‌కు వెళ్లే విద్యార్థుల ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు. వాట్సాప్‌లో అపరిచితులు పంపే లింకులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఓపెన్ చేయవద్దని, బ్యాంకు అధికారులమంటూ ఎవరైనా కాల్ చేసి మీఖాతా వివరాలు అడిగితే చెప్పవద్దని సూచించారు. మహిళల పట్ల ఎవరైనా వేధింపులకు పాల్పడితే 100 నంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ సదయ్య, షీటీమ్ బృందం సభ్యులు ప్రశాంతి, స్వప్న, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆరునెలలకు ఒకసారి ఆరోగ్యపరీక్షలు చేయించుకోవాలి



హుస్నాబాద్‌లో బీమాపత్రాలు అందుకున్న వీధివ్యాపారులతో కమిషనర్, మల్లికార్జున్‌గౌడ్,బ్యాంక్ మేనేజర్ సంజీవ్

హుస్నాబాద్‌టౌన్, జూన్ 10: ఆరోగ్యమే మహాభాగ్యమనే విషయాన్ని గుర్తించి ఆరు నెలలకు ఒకసారి ఆరోగ్యపరీక్షలు చేయించుకోవాలని మున్సిపల్‌కమిషనర్ టి. మల్లికార్జున్‌గౌడ్ సూచించారు. వందరోజుల ప్రణాళికలో భాగంగా హుస్నాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మహిళా సంఘాల సభ్యులకు స్థానిక ప్రభుత్వ దవాఖానలో మంగళవారం పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పనిఒత్తిడిలో ఆరోగ్యసమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా 30 మంది వీధి వ్యాపారులకు యూనియన్ బ్యాంకులో ఆరోగ్య బీమా చేయించారు. 50 ఏండ్లలోపు ప్రతి ఏటా రూ.436 , 50 ఏండ్లనుంచి 70 ఏండ్లలోపు వారు ప్రతిఏటా రూ.20 చెల్లించి ప్రమాద బీమా పొందవచ్చన్నారు. అంతకుముందు తిరుమలగార్డెన్‌సమీపంలో పేరుకుపోయిన చెత్తతొలగింపును ఆయన పరిశీలించారు. ఈకార్యక్రమాల్లో మున్సిపల్‌మేనేజర్ సంపత్‌రావు, దవాఖాన సూపరింటెండెంట్ రమేశ్‌రెడ్డి, యూనియన్ బ్యాంక్‌మేనేజర్ సంజీవ్, పర్యావరణఅధికారి దయ్యాల రవికుమార్, వార్డుఅధికారులు, మెప్మా ఆర్పీలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



చేర్యాలలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

## కాంగ్రెస్ పాలనలో కుట్రలు, కుతంత్రాలే

చేర్యాల, జూన్ 10 : కాంగ్రెస్ పాలనలో కుట్రలు, కుతంత్రాలే రాజ్యమేలుతున్నాయని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ముస్త్యాల నాగేశ్వర్‌రావు, సీనియర్ నాయకులు ముస్త్యాల బాల్‌నర్సయ్య, అంకుగారి శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డి అన్నారు.పట్టణంలో మంగళవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల రాష్ట్రంలోని పలు జిల్లాలు సస్యశ్యామలంగా మారడంతో పాటు విరివిగా పంటలు పండినట్లు గుర్తుచేశారు.కాళేశ్వరం ప్రాజెక్టును సైతం ప్రపంచ దేశాలు, ఇంజినీరింగ్ అధికారులు గొప్ప ప్రాజెక్టుగా కొనియాడారన్నారు. తక్కు వ ఖర్చు, తక్కువ సమయంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల రైతులకు ఊరట కలిగిందన్నారు. సాగు నీటితో పాటు తాగు నీటికి ఎలాంటి లోటు లేకుండా కాళేశ్వరం ఆదుకుందన్నారు. బీజేపీతో కాంగ్రెస్ నేతలు జతకట్టి బీఆర్ఎస్ పార్టీని అణిచివేయాలని చూస్తున్నారని, కానీ ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో బుద్ధిచెప్పడం ఖాయమన్నారు. నేడు కాళేశ్వరం కమిషనర్ ముందు హాజరుకానున్న కేసీఆర్‌కు సంఘీభావంగా హైదరాబాద్ తరలివెళ్లనున్నట్లు తెలిపారు.సమావేశంలో నాయకులు చంటి, వెంకట్‌రెడ్డి, తిరుపతి గౌడ్, యూత్ ఇన్‌చార్జి అంజయ్య, ఇన్నారెడ్డి, యాట భిక్షపతి, పచ్చిమడ్ల మానస, ఒగ్గు శ్రీశైలం, అమర్‌గౌడ్ పాల్గొన్నారు.

## పెంచిన బస్‌చార్జీలు తగ్గించాలి



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్వీ నాయకులు

సిద్దిపేట అర్బన్, జూన్ 10: ఆర్టీసీ బస్సు చార్జీల పెంపును వెంటనే విరమించుకోవాలని బీఆర్ఎస్వీ సిద్దిపేట పట్టణ అధికార ప్రతినిధి మేరుగు మాధవ్ డిమాండ్ చేశారు. మంగళవారం సిద్దిపేట పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రభుత్వం ప్రజలపై భారం మోపే విధంగా బస్సు చార్జీలు పెంచిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అని చెప్పి, 20 శాతానికి పైగా చార్జీలు పెంచి పేద, మధ్య తరగతి విద్యార్థులు, చిరుద్యోగులపై భారం మోపిందన్నారు. ఇష్టారీతిన నిర్ణయాలు తీసుకొని ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు.బీఆర్ఎస్వీ నాయకులు పోతుల నరేశ్, వాసు, మహేశ్, నవీన్ పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల్లో పిల్లల సంఖ్య పెంచాలి



జగదేవపూర్‌లో అవగాహన కల్పిస్తున్న సీడీపీవో సరిత



అమ్మ మాట అంగన్‌వాడీ బాటలో మున్సిపల్ చైర్‌పర్సన్ మంజులారాజనర్సు

జగదేవపూర్, జూన్10: అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల సంఖ్య పెంచేందుకు అమ్మ మాట అంగన్‌వాడీ బాట చేపడుతున్నట్లు సీడీపీవో సరిత తెలిపారు. మంగళవారం జగదేవపూర్‌లో స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులతో కలిసి అమ్మ మాట అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొత్తకవిత, వీవో శివలక్ష్మి, పోషణ్ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ కిరణ్, సెక్టార్ సూపర్‌వైజర్ భవాని, అంగన్‌వాడీ టీచర్లు వాణి, సంతోష పాల్గొన్నారు.

**చిన్నపిల్లలను అంగన్‌వాడీలో చేర్పించాలి**

సిద్దిపేట, జూన్ 10: చిన్నపిల్లలను అంగన్‌వాడీలో చేర్పించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మంజులారాజనర్సు కోరారు. పట్టణంలోని 24వ వార్డులో అమ్మమాట అంగన్‌వాడీ బాటలో ఆమె పాల్గొని అంగన్‌వాడీలో చిన్నపిల్లలకు కలిగే లాభాలు, బడి ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు శైలజ, వనిత, భవాని, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనంలో తేడా రావొద్దు



సమావేశంలో పాల్గొన్న ఆయా గ్రామాల ప్రధానోపాధ్యాయులు

వర్గల్,జూన్10: ప్రభుత్వ పాఠశాలలు ఈనెల 12 నుంచి తిరిగి ప్రారంభమవుతున్న దృష్ట్యా మధ్యాహ్నం భోజనంలో తేడా రావద్దని మండల ఇన్‌చార్జి విద్యాధికారి సునీత సూచించారు. మంగళవారం మానవ వనరుల కేంద్రంలో ప్రధానోపాధ్యాయులు, మధ్యాహ్న భోజన నిర్వాహకుల సమావేశం నిర్వహించారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజన వసతి,ఇతర సౌకర్యాలపై సమావేశంలో చర్చించారు. ముఖ్యంగా మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఐఎస్ నవీన్, సీఆర్‌పీలు, కుమార్,కరుణాకర్,యాదగిరి,భూపాల్ పాల్గొన్నారు.

## మెరుగైన సాగు పద్ధతులపై అవగాహన

మద్దూరు(ధూళిమిట్ట), జూన్10: ధూళిమిట్టలోని రైతువేదికలో వ్యవసాయ పరిశోధన స్థానం తోర్నాల, జిల్లా వ్యవసాయశాఖ సహకారంతో మెరుగైన సాగు పద్ధతులపై అవగాహన కల్పించేందుకు మంగళవారం ‘రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు’ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ జయ మాట్లాడుతూ రసాయన ఎరువులు అవసరం మేరకు మాత్రమే వినియోగించాలన్నారు. పచ్చిరొట్ట ఎరువుతో భూసారం పెరుగుతుందన్నారు.శాస్త్రవేత్త సతీశ్ మాట్లాడుతూ విత్తనాలు, ఎరువులు, కొనుగోలు సమయంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సాగు నీటి ఆదా కోసం వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలన్నారు. కార్యక్రమంలో ఏవో రామకృష్ణ ఏఈవోలు రాధిక, అఖిల్, కల్పన పాల్గొన్నారు.



ధూళిమిట్టలో రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త డాక్టర్ జయ

## భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలి



రేబర్తిలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

మద్దూరు(ధూళిమిట్ట), జూన్10: భూభారతి రెవెన్యూ సదస్సుల్లో రైతులు అధికారుల దృష్టికి తీసుకువచ్చిన భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్ డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని రేబర్తిలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్ మహ్మద్ అబ్దుల్ గఫూర్ రహీంకు సీపీఎం నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించి కబ్జాలో ఉన్న రైతులకు పట్టాలు అందజేయాలన్నారు. ప్రభుత్వం నిరుపేదలకు అందజేసిన భూములకు పట్టాలు పంపిణీ చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి జంగిలి యాదగిరి, నాయకులు నంగి కనకయ్య, అందె పరశురాములు, వంగపల్లి వెంకటయ్య, అందె కుమార్, వజ్జొల్ల మల్లయ్య, లింగయ్య, రాములు పాల్గొన్నారు.

### గులాబీ శ్రేణులు తరలిరావాలి

చేర్యాల, జూన్ 10 : కాళేశ్వరం కమిషన్ ఎదుట బుధవారం విచారణకు హాజరుకానున్న తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సంఘీభావం తెలియజేసేందుకు చేర్యాలటౌన్, చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, ధూళిమిట్ట మండలాల నుంచి బీఆర్ఎస్ నాయకులు హైదరాబాద్‌కు తరలివెళ్లనున్నారు.ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు చేర్యాల ప్రాంతం నుంచి గులాబీ శ్రేణులు హైదరాబాద్‌కు తరలిరావాలని చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, ధూళిమిట్ట, పట్టణ అధ్యక్షులు అనంతుల మల్లేశం, భిక్షపతి, సంతోష్, మంద యాదగిరి, నాగేశ్వర్‌రావు కోరారు. మంగళవారం స్థానికంగా మండల అధ్యక్షులు విలేకరులతో మాట్లాడారు. ఉదయం ఏడు గంటలకు కేసీఆర్ వ్యవసాయ క్షేత్రం వద్దకు వెళ్లి అక్కడి నుంచి హైదరాబాద్‌కు ఎమ్మెల్యే పల్లా ఆధ్వర్యంలో కాన్వాయ్‌గా తరలివెళ్లేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.చేర్యాల ప్రాంతానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు తమ సొంత వాహనాల్లో తరలిరావాలని కోరారు.

### స్వీట్లు పంపిణీ చేసిన సీపీఐ నాయకులు

చేర్యాల, జూన్ 10 : సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుపై ప్రత్యర్థులు వేసిన అనర్హత పిటిషన్‌ను హైకోర్టు విచారించి కొట్టివేయడంతో స్థానికంగా సీపీఐ నాయకులు స్వీట్లు పంపిణీ చేశారు.మండలంలోని పోతిరెడ్డిపల్లిలో సీపీఐ ఆధ్వర్యంలో మండల సహాయ కార్యదర్శి కత్తుల భాస్కర్‌రెడ్డి కార్యకర్తలు, అభిమానులకు స్వీట్లు పంపిణీ చేశారు. బాబు, నాగేశ్, రవి, మహేశ్, ఉపేంద్ర, చింటూ, మైపాల్, నరేశ్ పాల్గొన్నారు.

### ఉరివేసుకొని యువకుడి ఆత్మహత్య

వర్గల్,జూన్10:మండలంలోని నెంటూర్ గ్రామానికి చెందిన యువకుడు చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. బేగంపేట ఎస్సై మహేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం. గ్రామానికి చెందిన లింగస్వామి కొడుకు సాయికిరణ్(20) సోమవారం సాయంత్రం పనిమీద వెళ్తున్నానని చెప్పి పొలం వద్దగల చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తండ్రి లింగస్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

### సీపీని కలిసి డీటీవో

సిద్దిపేట టౌన్,జూన్ 10 : జిల్లా రవాణా శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన లక్ష్మణ్ మొదటి సారి సిదిపేట పోలీస్ కమిషనర్ అనురాధను మంగళవారం కలిసి పూల మొక్క అందజేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. వాహనదారులకు పారదర్శకంగా సేవలు అందించాలని లక్ష్మణ్‌కు సూచించి శుభాకాంక్షలు తెలిపారు.

### 27 వరకు సిటీ పోలీస్ యాక్ట్ అమలు

సిద్దిపేట,జూన్ 10: సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈనెల 27వ తేదీ వరకు సిటీ పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని పోలీస్ కమిషనర్ డాక్టర్ అనురాధ తెలిపారు. కమిషనరేట్ పరిధిలో ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించరాదన్నారు. కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలని సూచించారు. బంద్‌ల పేరిట బలవంతంగా సంస్థలు, కార్యాలయాలను మూసివేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్నివర్గాలు సహకారం అందించాలని కోరారు.

### ‘అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు’

సిద్దిపేట టౌన్,జూన్ 10 : కాంగ్రెస్ సర్కార్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో పారదర్శకత లోపించిందని ధర్మజమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బోయిని సదన్ ధ్వజమెత్తారు. సిద్దిపేటలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇందిరమ్మ కమిటీల పేరుతో జరిగిన ఎంపికలో అనర్హులకు ఇండ్లు మంజూరు చేశారని..అర్హులైన పేదలకు ఇండ్లు ఇవ్వకుండా అన్యాయం చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ చెప్పేది ఒకటి.. చేసేది మరోలా ఉందన్నారు.అనర్హులకు ఇండ్లు కేటాయించారని, కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించి అసలైన లబ్ధిదారులకు ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. సమావేశంలో నేతలు రాజు, చందు, ప్రసన్న, ఎల్లన్న, రఫీ, యాదగిరి పాల్గొన్నారు.

### ఉచిత యోగా తరగతులను వినియోగించుకోవాలి



సిద్దిపేట టౌన్,జూన్ 10 : యోగా 11వ అంతర్జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకొని సిద్దిపేటలోని వివిధ ప్రాంతాల్లో ఉచిత యోగా శిక్షణ తరగతులు ప్రారంభంకానున్నాయని యోగా ప్రతినిధులు తెలిపారు. సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం శిక్షణ తరగతుల గోడ పత్రికను ఆవిష్కరించారు.అనంతరం ప్రతినిధులు మాట్లాడుతూ.. భారతీయ సంప్రదాయ యోగా నేడు ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో అశోక్, శ్రీనివాస్ రెడ్డి, సతీశ్, అంజయ్య, శోభ, లిఖిత్, శ్రీనివాస్ పాల్గొన్నారు.